వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నూతన వధూవరులకు ఎమ్మెల్యే పల్లా ఆశీర్వాదం

బచ్చన్నపేట, నవంబర్ 13 : మండల కేంద్రంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కొడవటూరుకు చెందిన బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మినలాపురం శివకుమార్ (చింటూ) వివాహానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, నాయకులు కరికె కరుణాకర్, మినలాపురం కనుకయ్య, అత్యూరి కనుకయ్య, నీల శ్రీనివాస్, కందారం కనుకాచారీ, ఏళ్ల యాకంరెడ్డి ఉన్నారు.

అయ్యప్ప గుడిలో ఎమ్మెల్యే పల్లా పూజలు

జనగామ చౌరస్తా, నవంబర్ 13 : జిల్లా కేంద్రంలోని బాణాపురం అయ్యప్ప స్వామి ఆలయాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. దేవాలయ ప్రధాన అర్చకుడు కాసోజు రాజేశ్వరాచార్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే పల్లాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 41 రోజుల మండల దీక్ష మాలదారులకు అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే పల్లా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జూకంటి శ్రీశైలం, యూత్ ప్రెసిడెంట్ సందీప్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: JANGAON

H.M.O.P. NO. 92 OF 2023

Between:
Salla Ravinder ...Petitioner
AND
Salla @ Devarakonda Sravanthi ...Respondent
To,
Respondent: Salla @ Devarakonda Sravanthi W/o Salla Ravinder, D/o Devarakonda Narsaiah, Aged: 34 Years, Occupation: Housewife, R/o EK PLAZA, Devarakonda Sravanthi, D/o Devarakonda Narsaiah, RR Footwear, Main Road, Thorrur (Depot) Opp: Sri Balaji Foot wear, Dist Mahabubabad.

NOTICE

That the above petitioner has filed the above case for Divorce against the respondent that earlier summons were send to you by this Hon'ble Court those were returned being unserved. Hence per court orders, this publication is being issued for your appearance in the above case which is posted to 29-11-2024 for your appearance before the above court in above case at 10:30 AM you are required to appear on the said date either in person or through An Advocate Failing which matter shall be heard and decided Ex-Parte.
(By order of the court)
Sd- **BIRRU SWAPNA, SYED IMRAN**
Advocates, Siddipet Road,
Opp. Gayathri Gardens Jangaon.
Cell: 9390592364, 8125499940.

సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శిగా ప్రకాశ్

జనగామ చౌరస్తా, నవంబర్ 13 : సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శిగా జోగు ప్రకాశ్ ఎన్నికయ్యారు. ఇటీవల స్థానిక కామాక్షి వేడుకల మందిరంలో జరిగిన మహాసభలో నూతన కార్యదర్శిగా ప్రకాశ్‌ను రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రకాశ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ కనెక్షన్లకు 490 దరఖాస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 13 : స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం 490 దరఖాస్తులు వచ్చాయని విద్యుత్ శాఖ డీఈ రాంబాబు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో 81, కొడకండ్ల 50, పాలకుర్తి 165, చిల్పూరు 88, జఫర్‌గఢ్ మండలంలో 100 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా కనెక్షన్లు ఇస్తామని తెలిపారు.

పోక్సో కేసు నమోదు

బచ్చన్నపేట, నవంబర్ 13 : బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన ఓ బాలిక (17) కటుంబ సభ్యులు ఉపాధి కోసం యాదాద్రిభువనగిరి జిల్లా మాసాయిపేటకు వెళ్లారు. అక్కడ 16 ఏళ్ల బాలుడు అమెతో పరిచయమయ్యాడు. మాయమాటలు చెప్పి లైంగిక దాడి చేసినట్లు బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్సై వెల్లడించారు. బాధితురాలిని భరోసా కేంద్రానికి పంపించామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పకడ్బందీగా గ్రూప్-3 ప్రవేశ పరీక్ష

- జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 5,446 మంది అభ్యర్థులు : అదనపు కలెక్టర్ వెల్లడి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులు

జనగామ చౌరస్తా, నవంబర్ 13 : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో గ్రూప్-3 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్ష బయోమెట్రిక్ విధానంపై సంబంధిత అధికారులకు ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 16 కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షకు 5,446 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష రెండు పూటలుగా, రెండు రోజులు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష సమయానికన్నా అరగంట ముందే అభ్యర్థులు కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల కోసం 16 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 16 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 16 మంది అబ్జర్వర్లు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్, 43 మంది బయోమెట్రిక్ అధికారులు, 55 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, నాలుగు రూట్లకు నలుగురు రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకురావొద్దన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తూ సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని పింకేశ్‌కుమార్ ఆదేశించారు. పరీక్ష ప్రారంభ సమయానికన్నా ముందే హాల్లోకి హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మన్సూరి, గ్రూప్-3 పరీక్ష జిల్లా కన్వీనర్ డాక్టర్ నర్సయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలి

గ్రూప్-3 ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో బుధవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తూ, కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్స్‌ను మూసివేయించాలని పోలీసులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే కడియంకు గుణపాఠం తప్పదు

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 13 : గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్‌లో చేరినందున ప్రజలు గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని చెబుతున్న కడియం తన వైఖరి ప్రకటించాలన్నారు. 1985లో పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని రాజీవ్‌గాంధీ తీసుకొచ్చారని, దీనిని ఎన్నికల మ్యానిఫెస్టోలో రాహుల్‌గాంధీ పెట్టారని గుర్తు చేశారు. పార్టీ ఫిరాయిస్తే రాళ్లతో కొట్టాలన్న సీఎం రేవంత్‌రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకున్నారా అని రాజయ్య ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల్లో ముగ్గురిపై మాత్రమే డివిజన్ బెంచ్ విచారణ జరుపగా, మిగతా ఎమ్మెల్యేలు కుడిదిలో పడ్డ ఎలుకల్లా ఉన్నారని ఎద్దేవా చేశారు. హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మణిపూర్, ఢిల్లీ రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయించిన వారిని డిస్ క్వాలిఫై చేశారని, ఓ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేశారన్నారు. ఫిరాయింపులకు పాల్పడిన వారిలో తొమ్మిది మంది నిశ్శబ్దంగా ఉంటే కేవలం కడియం మాత్రమే విమర్శలు చేస్తున్నారని అన్నారు. మరోవైపు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వెంటనే డబ్బులు చెల్లించడం లేదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్, కనకం గణేశ్, ప్రసాద్, గుండె మల్లేశ్, చిట్టిబాబు, ఆకారపు అశోక్, మాతంగి దేవయ్య, మహిపాషా పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జనగామ చౌరస్తా, నవంబర్ 13 : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం ఉదయం 10.45 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో వారోత్సవాలు ప్రారంభమవుతాయని పింకేశ్‌కుమార్ పేర్కొన్నారు. 15న పుస్తక ప్రదర్శన, సభ్యత్వ నమోదు, 16న పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం, 19న మహిళలు, బాలికలకు రంగోలి పోటీలు, 20న ముగింపు సమావేశం, బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని పింకేశ్ కుమార్ తెలిపారు. వీటిని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, నవంబర్ 13: మండల కేంద్రానికి చెందిన చింతకింది ఎల్లయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులను బుధవారం పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు రాపోలు రామ్మూర్తి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎల్లయ్య మృతి చేనేత కార్మికులకు తీరనిలోటన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, చింతకింది భిక్షపతి, రాపోలు సురేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రవి

రఘునాథపల్లి, నవంబర్ 13: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని కంచనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న జేరిపోతుల రవిని నియమించారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాగ కైలాసం బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

పాలకుర్తిలో రూ.20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

పరిరక్షించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు దళితుల వినతి

రోహిత్ సింగ్‌కు ఫిర్యాదు చేస్తున్న దళితులు

పాలకుర్తి, నవంబర్ 13: నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో ప్రభుత్వ భూములు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు అలసత్వంతో అన్యాక్రాంతమవుతున్నాయి. పాలకుర్తిలో ప్రభుత్వ కార్యాలయాలకు ప్రభుత్వ భూములు లభించని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారుల అండదండలతో సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఎస్సీ కాలనీ సమీపంలో సర్వే నంబర్ 393/A, 393/Bలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పేరున 28-03-1972లో గ్రామానికి చెందిన వీరమనేని యాదమ్మ భర్త లక్ష్మీనర్సయ్య, వీరమనేని కమలాకర్‌రావు తండ్రి లక్ష్మీనర్సయ్య ఇద్దరు కలిసి డ్యాక్యూమెంట్ నంబర్ 509/1972 ఎస్సీ కార్పొరేషన్‌కు 6.32 ఎకరాల భూమిని విక్రయించి జనగామలో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ భూమి చాలా ఏళ్లుగా ఖాళీగా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో పాలకుర్తికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి వీరమనేని కమలాకర్‌రావు వారసుల పేరున గత పాలకుల సాయం, రెవెన్యూ అధికారుల అండదండలతో తప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలను సృష్టించి కొంత మంది దళితులతో కలిసి ప్లాట్లుగా మార్చారు. ఇదే భూమిని జనగామ ప్రాంతానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి ప్లాట్లుగా మార్చి విక్రయించారని దళితులు గాదెపాక శ్రీనివాస్, ఎడవెల్లి రమేశ్ రాజా, ఎడవెల్లి సోమన్న, గుగ్గిళ్ల యాకయ్య, దొంతమల్ల గణేశ్ బుధవారం పాలకుర్తికి వచ్చిన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని రికవరీ చేసి ఎస్సీ ప్రభుత్వ భవన నిర్మాణ సముదాయాలకు కేటాయించాలని వారు కోరారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే నిర్వహించాలి : కలెక్టర్

నర్సింగాపురంలో సర్వేను పరిశీలిస్తున్న రోహిత్ సింగ్

బచ్చన్నపేట/జఫర్‌గఢ్/కొడకండ్ల, నవంబర్ 13 : సమగ్ర కుటుంబ సర్వేను జిల్లాలోని అన్ని గ్రామాల్లో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఎన్యుమరేటర్లకు సూచించారు. బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు తమ్మడపల్లిలో ఇంటింటా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, కుల గణనను ఎన్యుమరేటర్లు పక్కాగా నిర్వహించాలన్నారు. తప్పు లేకుండా ఫారాలు నింపాలన్నారు. సమగ్ర సమాచారం సేకరించి అన్ని అంశాలను పూర్తి చేయాలన్నారు. ప్రతి రోజూ 15 మంది దరఖాస్తుదారుల నుంచి వివరాలను సేకరించాలనారు. పూర్తయిన ఫారాలను సాయంత్రం సూపర్‌వైజర్లకు అప్పగించాలన్నారు. కోడ్‌లు వేయడంలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆరబోసిన ధాన్యాన్ని రైతులు తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేయొచ్చన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావు నాయక్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు. జఫర్‌గడ్ మండలం సాగరంలో నిర్వహించిన సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో సుమన్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలు ఇచ్చారు. తప్పులు దొర్లకుండా ఫారం నింపాలన్నారు. కొడకండ్లలో మండలం నర్సింగాపురంలో సర్వేను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు.

పర్యాటకరంగ పనుల్లో వేగం పెంచాలి

పాలకుర్తి, నవంబర్ 13: పర్యాటక పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో పర్యాటక పనులపై అధికారులు ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రోహిత్‌సింగ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని సోమనాథుడి కల్యాణ మండపం, సోమనాథ ఆడిటోరియం ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయన్నారు. కల్యాణ మండపానికి కిరాయిని నిర్ణయించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ డీఈతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ నెల 15వ తేదీన ఆఖండజ్యోతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇంటింటి సర్వేపై అదనపు కలెక్టర్ ఆసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో చురుగ్గా సాగుతుండగా పాలకుర్తి మండలంలో ఆలస్యంగా జరుగుతోందన్నారు. ఆలసత్వం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, పీఆర్‌డీఈ చారి, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, డీటీ వేణు, ఆర్ఐలు రాకేశ్, శ్రీకాంత్, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు

నర్మెట, నవంబర్ 13 : అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 18 కిలోల ఎండు గంజాయిని సీజ్ చేశారు. స్థానిక ఎస్సై నైనాల నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రంలోని తుకున ప్రధాన్ అదే రాష్ట్రంలోని పోల్పని గ్రామానికి చెందిన వసంత్ వద్ద 18 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో అధిక ధరకు విక్రయించేందుకు ఈ నెల 11న ఈస్ట్ కోస్టు రైలులో బయలుదేరాడు. ఈ నేపథ్యంలో బుధవారం వరంగల్‌లో రైల్వే పోలీసులు తనిఖీ చేస్తుండగా అతను భయంతో పారిపోవాలని యత్నించి జనగామలో రైలు దిగి నర్మెటకు ఆటోలో వచ్చాడు. తిరిగి జనగామకు వెళ్లేందుకు గుంటూరుపల్లి స్టేజీ వద్ద వేచి చూస్తుండగా అటుగా వెళ్తున్న పోలీసులు అనుమానంతో చెక్ చేశారు. అతడి వద్ద రెండు ట్రాలీ బ్యాగుల్లో 18.7 కిలోలున్న పది గంజాయి ప్యాకెట్లు లభించాయి. వీటిని సీజ్ చేసి తుకునపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు ఖరారు

పాలకుర్తి, నవంబర్ 13: చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా మండలంలోని కొండాపురం శివారు పెద్ద తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు లావుడ్యా భాస్కర్ సతీమణి లావుడ్యా మంజులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు సతీమణి నల్లా అండాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాలకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అనుముల మల్లారెడ్డిని నియమించారు. కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఏడు నూతులకు చెందిన వ్యాపారవేత్త ఈరెంటి సాయి కృష్ణను నియమించారు.

మహాదేవ కల్యాణోత్సవం

దేవరుప్పుల, నవంబర్ 13: మండలంలోని పెదమడూరు నాగేశం మహాదేవ ఆలయంలో బుధవారం శివకల్యాణోత్సం ఘనంగా జరిగింది. ఉదయం స్వామి వారి శోభాయాత్రను కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో బుత్తికుడు దేవగిరి సంతోష్‌శర్మ స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు మూటకొండూరు కార్తీక్‌శర్మ దంపతులు కల్యాణతంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు పెద్దాపురం వేంకటేశ్వరశర్మ, మూటకొండూరు సాయి వివేక్‌శర్మ, సాయి ప్రణీత్‌శర్మ, భజన మండలి అధ్యక్షుడు మాన్యపు సిద్ధేశ్వర్, నాయకపు శ్రీనివాస్, బుక్క రమేశ్, వెంకన్న, శ్యామల సుధాకర్‌రెడ్డి, ఊడుగుల ప్రభాకర్, మలి పెద్ది నర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

పాలకుర్తి, నవంబర్ 13: ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి మల్లిఖార్జున్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా విధులు నిర్వర్తించాలని, డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట డాక్టర్లు భాస్కర్, సిద్ధార్థ్‌రెడ్డి, స్ఫూర్తి, స్పందన ఉన్నారు.

VAAGDEVI PHARMACY COLLEGE
Accredited by NAAC with 'A' Grade (Autonomous)
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to JNTUH, Hyderabad
Contact: 8886536969, 7799096969, www.vaagdevipharmacycollege.com

VAAGDEVI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Private Un-Aided Non-Minority, Approved by PCI, New Delhi & Affliated to KU Warangal.
Contact: 8309602244, 9989836567, www.vaagdeviips.org

NOTIFICATION FOR EAPCET(B) SPOT ADMISSIONS-2024-25

Few seats are available in **B.Pharmacy & Pharm-D** Courses. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on **16.11.2024 at 09:00am.** Along with all Original Certificates and tution fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET(B)-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.

Date: 13.11.2024 **Sd/-Principal**

Khammam Road, Bollikunta, Warangal-506005. Telangana State

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **25 నవంబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | రుణ A/c నెం. | వినియోగదారు పేరు